జ్ఞాన యోగం

నిద్ర సమాధి



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని స్క్రిబ్డ్ వెబ్ సైట్ నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. దీనిద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్ధులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) స్క్రిబ్డ్ వారి వెబ్ సైట్: https://www.scribd.com
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో స్క్రిబ్డ్ వారి సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Helpline: 9042020123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

స్క్రైబ్డ్ వారి వెబ్ సైట్:

http://www.scribd.com



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

మానవుడు శారీరక మానసిక ధర్మములతోపాటు, ఆత్మజ్ఞానధర్మములు కలిగి జీవించే ఉత్తమజీవి. శరీరమనోధర్మములైన జాగ్రత్, స్వప్న, నిద్రావస్థలు మానవులకు, పశుపక్ష్యాదులకు సమానములే! అయినా మానవుడు ఈ మూడు అవస్థలను దాటి, తురీయావస్థనొంది, ఆత్మజ్ఞుడై ఆనందించే మహా భాగ్యశాలి. జీవులకు నిద్ర అనేది భగవంతుడిచ్చిన గొప్పవరము! నిద్రే లేకుంటే మానవుల ధనాశకు హద్దులుండవు. స్వార్థం మితిమీరి వెఱ్ఱిపరుగులు తీస్తుంది. మనస్సు కోరికల పుట్టయై, గట్టులు త్రెంచుకొని ఉరకలు వేస్తుంది. ఇటువంటి పిచ్చి పరుగులను నియమించి, కొంతసేపైనా మనిషిని (జీవిని) విశ్రాంతిపాత్రుని చేసి, సుఖపరవశునిజేసేది సుషుప్తి (నిద్ర). మనశ్శరీరములకు విశ్రాంతినిచ్చి, దస్సిన శరీరయంత్రమును పునశ్చైతన్యవంతము గావించేది-నిద్ర. నిద్ర బొత్తిగా లేకపోయినా, అతిగా నిద్రించినా రెండూ అనారోగ్యలక్షణములే!

నిద్ర - సమాధి


నిద్ర అనగా "నియతం ద్రాంతి ఇంద్రియాణి అత్ర" దీనియందు ఇంద్రియములు నియతముగా ఉపరతములగును (ఉడిగియుండును) – అని వ్యుత్పత్తి. అనగా ఇంద్రియములు నిద్రాసమయమున తమ తమ వృత్తులను చాలించి, అణగిఉంటాయని తాత్పర్యము.

సుషుప్తి అనగా కోరికలు లేని నిద్ర. నాడితోడి మనస్సంయోగ రూపమగు జ్ఞానశూన్యమైన అవస్థ = సుఖనిద్ర. తమో గుణప్రధానమైన అజ్ఞానము. శారీరకమానసిక వ్యాధులు లేక ఆరోగ్యవంతుడైన వానికి ఇట్టి నిద్ర (సుషుప్తి) కొన్నిగంటలసేపు లభిస్తుంది. ఇది ఒక విధమైన ఆనందము. కాని ఇది అజ్ఞానరూపమైనది. ఇది సర్వజీవసాధారణ మైనది.

"సమాధి" అనగా "సమ్యక్ ఆధీయతే మనః అత్ర" అని వ్యుత్పత్తి. చక్కగా ధారణ, పోషణములు కలిగిఉండడం; ఇంద్రియ నిగ్రహము; మనస్సు ఇందు లెస్సగా ఉంచబడును – అని అర్థములు. (సమ్ + ఆధి = సమాధి) ఇది ఇంద్రియములకు అతీతమైన అవస్థ. కొందరు నిద్రావస్థను నటిస్తూ, అనుభవిస్తూ తాము సమాధిస్థితిలో ఉన్నామని ప్రకటించుకొంటారు. అమాయకులైనవారు నిజంగా కనులుమూసికొని ఉన్నదంతా "ధ్యానము" , "సమాధి" అని నమ్మి మోసపోతారు. కనుక ఈ వ్యాసమున నిద్రకు, సమాధికిగల భేద సాదృశ్యములు యథామతిగా, అనుభవజ్ఞుల, శాస్త్రజ్ఞుల వచనాను సారము సంగ్రహముగా పేర్కొనటం జరిగినది. జిజ్ఞాసువులకు ఈ వివరణము ఏకొంతయినా ఉపకరించ గలదు.

నిద్ర : (1) మనస్సు స్థూల శరీరముపై నుండటం జాగ్రదవస్థ,

డాక్టర్ పమిడికాల్వ చెంచుసుబ్బయ్య



సూక్ష్మ శరీరముపై నుండటం స్వప్నావస్థ. కారణ శరీరముపై చేరి, ఆత్మలోనికి ప్రవేశించుట నిద్ర (సుషుప్తి).

సమాధి : **(1)** ఇంద్రియములతోడి మనస్సు ఆత్మలోనికి ప్రవేశించి, ఆత్మగుణములను పొందటం.

నిద్ర : **(2)** జ్ఞానము, జ్ఞేయము, జ్ఞాత అనే త్రిపుటి నిద్రించే సమయమున ఉండదు. మేల్కొన్న తర్వాత నిద్రయొక్క అనుభూతి పరమైన త్రిపుటి ఉంటుంది. అనగా తాను సుఖముగా నిద్రించితినన్న ఎఱుక ఉంటుంది.

సమాధి : **(2)** ఇందు త్రిపుటి ఉండదు. కాని సమాధి నుండి బ్రాహ్యప్రజ్ఞకు వచ్చినపుడు అనుభవపూర్వకమైన ఎఱుక ఉన్నా అది జ్ఞానముతో కూడి పరిశుద్ధమై, శుద్ధ సత్త్వముతో ప్రకాశిస్తుంది.

నిద్ర : **(3)** ప్రయత్నము లేకుండ – తనంతతానే వస్తుంది.

సమాధి : **(3)** మహాప్రయత్నముతో సిద్ధిస్తుంది.

నిద్ర : **(4)** గురువుతో అవసరములేదు. సౌకర్యములున్నా నిద్ర వస్తుందన్న నమ్మకము లేదు.

సమాధి : **(4)** గురువు, సాధన సామగ్రి అత్యంతావశ్యకము. గుర్వనుగ్రహమున్ననే తప్పక సిద్ధిస్తుంది.

నిద్ర : **(5)** జ్ఞానాదులు మనస్సుకు ప్రసారము చేయబడవు.

సమాధి : **(5)** మనస్సుకును ఆత్మయొక్క జ్ఞానము ప్రసారముచేయ బడుతుంది. కనుకనే శిష్యులకు బోధ, అనుగ్రహము, మహిమలు మొదలైనవాటిని గురువులు సిద్ధింప జేస్తారు.

నిద్ర : **(6)** మనస్సు ఆత్మలో మునిగి, మరల ఆత్మలక్షణములు ఏవీ లేనిదై, తనంతట తానే బయటకు వస్తుంది.

సమాధి : **(6)** సమాధినుండి వచ్చినపుడు మనస్సుకు ఆత్మయొక్క లక్షణములన్నీ అనుభవమునందు, నిత్యజ్ఞాపకమునందు ఉండి, ఇతరులకు ప్రసారముచేయుటకు వీలున్నది. (నిద్రకు ఇటువంటి ప్రసారశక్తి లేదు).

నిద్ర : **(7)** నిద్రించేవానిని చూసి, ఇతరులు అటువంటి అనుభూతిని పొందజాలరు. నిద్రలోనున్నవానికి సాత్త్విక స్థితులురావు.

సమాధి : **(7)** సమాధిలో నున్న వ్యక్తిని చూడటంచే, అతని సాన్నిధ్య ప్రభావమువలన వైరమున్న జంతువులుకూడ తమ సహజ వైరమును వదలి, అన్యోన్యమైత్రితో, సాత్త్విక ప్రవృత్తితో సంచరిస్తాయి. సాన్నిధ్యనివాసముచేతనే శిష్యులకు సర్వసంశయములు నివృత్తి కాగలవు.
ఉదా ॥ కణ్వాశ్రమము, శ్రీదక్షిణామూర్తి....

నిద్ర : **(8)** కాలపరిమితి ఉంది. ప్రతిదినము నిద్ర ఉండాలి. కొన్ని గంటలకే పరిమితము. మనస్సు ఆత్మలోనికి వెళ్ళి, తనంతతానే స్వతంత్రముగా మరల దేహభావమును పొందగలదు. అది అనాత్మ లక్షణములతో తిరిగి వస్తుంది.

సమాధి : **(8)** సమాధికి కాలపరిమితిలేదు. ఉదా ॥ విష్ణుదేవుని యోగనిద్ర, ముచికుందుని స్థితి, వాల్మీకిస్థితి మొదలైనవి. సమాధిలో ఆత్మ ఒక్కటే ఉంటుంది. అక్కడ మనస్సు ఆత్మయొక్క సంకల్పముతో, అనుమతితో, ఆత్మలక్షణములతో ప్రపంచమువైపునకు వస్తుంది.

నిద్ర : **(9)** ప్రకృతియందలి శీతోష్ణాది ద్వంద్వములు నిద్రకు అవరోధములు. నిద్రను ఎవరయినా భంగము చేయవచ్చు.

సమాధి : **(9)** ఇది ద్వంద్వాతీతస్థితి. ఇది గుర్వనుగ్రహముతో సిద్ధిస్తుంది. సమాధిని ఎవ్వరును భంగముచేయలేరు. చేయుటకై యత్నించినవారు భంగపడి నశిస్తారు. ఉదా॥ శివుని కంటి మంటతో మన్మథుడు భస్మమగుట. ఋషులశాపములు, మొదలైనవి.

నిద్ర : **(10)** శరీరమునకు అన్నపానాదులు లేకున్నా, అనారోగ్యం ఏర్పడినా, మనశ్శాంతిదూరమైనా, ఉన్మాదము, అల్లకల్లోలములు ఉన్నా నిద్రరాదు.

సమాధి : **(10)** నిరాహారులయినా, ఎన్ని కల్లోలములున్నా సిద్ధిస్తుంది.

నిద్ర : **(11)** నిద్ర నుండి మెలకువవచ్చిన వెంటనే దేహేంద్రియ ములతో పనులు చేయవలెనని ఉంటుంది (కార్యాసక్తుడగును).

సమాధి : **(11)** సమాధినుండి బాహ్య ప్రజ్ఞకు వచ్చినవానికి, దేహేంద్రియములతో పనిచేయవలెనని లేకపోగా – అతడు సహజ సమాధిస్థితిలో ఉంటాడు. ఉదా॥ నారదాదులు. లౌకికంగా ఎన్ని వ్యవహారములలో ఉన్నా, వారి మనస్సు భగవంతుని యందే లగ్నమైఉంటుంది.

నిద్ర : **(12)** అలసిపోయిన యింద్రియములు నిద్రలోనికి వెళ్ళగలవు.

సమాధి : **(12)** ఇంద్రియపాటవముంటే సమాధి సిద్ధిస్తుంది.

నిద్ర : **(13)** ఇందు శరీరత్రయముయొక్క అజ్ఞానము ఉండును. కాని ఆత్మభాసమాత్రము ఉండగలదు (నేను నిద్రించినాను అనే కించిద్ జ్ఞానము).

సమాధి : **(13)** సమాధిలో స్థూల సూక్ష్మ కారణ శరీరముల జ్ఞానమునకు మూలమైన చేతన – అతీత, అనాగత, వర్తమాన త్రికాల జ్ఞానవేదికగా పనిచేయుటకై ఆత్మకు విధేయముగా ఎప్పుడును అందుబాటులో ఉంటాయి. నిర్వికల్ప సమాధి పొందినవాని పాంచభౌతిక శరీరము 21 రోజులకు మించి ఉండదని యోగ శాస్త్రము పేర్కొన్నది. కాని ఉపనిషత్తుల ప్రకారము – పాంచభౌతిక శరీరము లేకపోయినా, ఆత్మ

శక్తి వలన నిర్మితమైన తేజశ్శరీరము మాత్రము ఉండునని, అందుకే ఆ శరీరమునకు మలమూత్రాదిదోషములుగాని, మృతాశౌచాదిదోషములు కాని ఉండవని సిద్ధాంతము. ఇది ఉపాధికి అతీతమైన జ్ఞానానందస్థితి !

నిద్ర : **(14)** తమోగుణాత్మకము.

సమాధి : **(14)** గుణాతీతస్థితి. శుద్ధ సాత్త్వికము. ఉదా॥అవధూతల స్థితి.


నిద్ర : **(15)** ఇంద్రియములు ప్రపంచాభిముఖముగా పని చేయవు. కాని సూదిగ్రుచ్చినను, దోమ కుట్టినా అసంకల్పిత ప్రతీకారచర్యమాత్రము ఉండును. అనగా నిద్రించుచునే కాలు మడచుకొనుట, చేతులతో తుడుచుకొనుట, చేతులు కాళ్ళు విదిలించుట వంటివి జరుగును.

సమాధి : **(15)** సమాధిలో ఇంద్రియములు ఏ విధముగాను పని చేయవు. కాని భౌతికముగా ఏది జరిగినను అది "రికార్డ్ మాత్రము" కాగలవు. ఆ స్థితిలో ఆత్మనుండి ఆదేశములేనిదే ఇంద్రియములు స్పందించవు. ఉదా॥ శమీకమహర్షి మెడలో పరీక్షిత్తు చచ్చినపామును వేసిన సన్నివేశము. ఆ సంగతి శమీకునికి తెలియును. అనగా ఇంద్రియములు గుర్తించినవి. కాని ఆత్మ నుండి ఆదేశము రానందున ప్రతీకారము లేదు. అనగా వార్తామాత్రమయిన జ్ఞానము ఉండును. వీనికి సంకల్పిత ప్రతీకారము ఆత్మ నుండి రావలసిఉంటుంది.

నిద్ర : **(16)** నిద్ర – అందరికిని ఒకే అనుభూతి. ఇందులో దేశ, కాల, వయో, లింగ, కుల, మత, జాతి భేదములు లేవు.

సమాధి : **(16)** జ్ఞానభూమికలను బట్టి, సాత్త్విక – రాజస – తామస దేవతలను బట్టి, ఉపాసనాస్థితులను బట్టి, అనుభూతులు భిన్న భిన్నములుగా ఉంటాయి. అప్పటి ప్రవృత్తులును వేర్వేరుగా ఉంటాయి. అనగా కన్నీరు వచ్చుట, శరీరము పులకరించుట, ఆవలింతలు, ఒళ్ళువిరుపులు, నవ్వుట, పడిపోవుట, గంతులు వేయుట, పాటలు పాడుట, మౌనముగా నుండుట, ఇట్లు ఆయా దేవతల సాత్త్విక రాజస తామస భేదములను బట్టి, ఉపాసనా భేదములను బట్టి ఎన్నో భేదములుంటాయి. సగుణసమాధివిషయములో భిన్న భిన్నమైన అనుభవములు ఉండును. సగుణ (సాకార) సమాధిలో భేదములు, వైరుధ్యములు, దేవతాంతర సాధనాంతరములు లోపభూయిష్ఠముగా కన్పించే అవకాశము గలదు. కాని నిర్గుణసమాధిమాత్రము ఎల్లరికిని ఏకరూపమే! ఇదే మహాసమాధి! ఈ మహాసమాధికి తక్కినవన్నీ సోపానములు కాగలవు. (నిద్రవలె అందరికీ మహాసమాధి సమానమైన అనుభూతి.)

108 దివ్య తిరుపతులు



తిరు విణ్ణగర్ (గగన నగరం)



ఈ క్షేత్రం కుంభకోణంకి 5 కి.మీ దూరంలో ఉంది. ఇక్కడ స్వామి "ఉప్పిలియప్పన్" భూదేవీ సహితులై విష్ణువిమానంలో తూర్పుముఖంగా నిలుచున్న స్వామి. మార్కండేయ మహర్షికి, గరుత్మంతునికి, కావేరినదికి ప్రత్యక్షం. ఇక్కడ అహోరాత్ర(ఆర్తి) పుష్కరిణి కలదు. ఈ ఆలయంలోని స్వామికి ఉప్పువేయకుండా(లేని) ప్రసాదాలను నివేదిస్తారు.

పొయిగైఆళ్వారు, పెయాళ్వార్లు, నమ్మాళ్వారు, తిరుమంగై ఆళ్వారులు కీర్తించిన దివ్యస్థలం.

వివరణము : గాఢనిద్ర – సమాధి ఒకే విధముగా కన్పించినను, నిద్రలో మనస్సు ఆత్మలక్షణములను గ్రహించదు. ఆత్మలో ప్రవేశించినను, దాని లక్షణములను స్వీకరింపకయే బహిర్ముఖమగును. కాని సమాధిలో మనస్సు ఆత్మలో లయించి, ఆత్మ లక్షణములతో బహిర్ముఖమవుతుంది. కనుకనే యోగి జీవన్ముక్తుడై ఉంటాడు. అతని మనస్సు ఆత్మరూపముగా మారియున్నందున, అతడు ఎన్ని వ్యవహార ములు చేస్తున్నా, దేనిలోను తగుల్కొనక, అంతరములో బ్రహ్మభావము తోనే ఉంటాడు. నిద్రలో ఇటువంటి బ్రహ్మభావన ఉండదు. నిద్ర శరీర కాంతిని తగ్గిస్తుంది. జాడ్యమును (సోమరితనమును) పెంచుతుంది. సమాధి, శరీరతేజమును పెంచుతుంది. చైతన్యశక్తిని కోటిరెట్లు పెంచుతుంది.

సమాధి సవికల్పమని, నిర్వికల్పమని ద్వివిధము. మనసు వాసనా శూన్యమై, ఆత్మయందు లీనమై ఉండటమే సమాధి. ఇదే మనోనాశము. నిద్రలో మనస్సు నశింపదు. ఇటువంటి మనోనాశపూర్వక సమాధి నొందినవానికి పునర్జన్మ లేదు. ఇదే విదేహముక్తి.

అహంకారము నశించిన పిదప, ధ్యానాభ్యాసము నుండి పుట్టిన బ్రహ్మాకార మనోవృత్తి యొక్క ప్రవాహమునే "సంప్రజ్ఞాత సమాధి" – అంటారు. అనగా "నేను బ్రహ్మమును చూశాను. ఆ ఆనందమును అనుభవించాను" అను జ్ఞానముంటుంది. ఇది రెండవ తరగతి (IInd Class) సమాధి!. "అసంప్రజ్ఞాత సమాధి" ఒకటిఉన్నది. ఇక్కడ చిత్తవృత్తులన్నీ నశించి, ప్రశాంతదశలో పరమానంద జ్ఞాన దీపకముగా ఆత్మ ప్రకాశిస్తుంటుంది. అనగా "త్రిపుటి" ఉండదు. దీపమునకు "నేను వెలుగుతున్నాను. కాంతి నిస్తున్నాను, నావలన వస్తు జ్ఞానము

కలుగుతున్నది" అనే ప్రజ్ఞ (తెలివి) ఎలా ఉండదో, కాంతితో ప్రకాశించ టమే ఎలా దాని లక్షణమో, అలా ఆత్మ కేవలము జ్ఞానదీపమై ఉండుట – "అసంప్రజ్ఞాత సమాధి". దీనినే మహాసమాధి, నిర్వికల్పసమాధి అంటారు. సంప్రజ్ఞాత సమాధి – వికల్పసమాధి. అందు "త్రిపుటి" ఉంంటుంది (జ్ఞాత, జ్ఞేయము, జ్ఞానము).

వాసనాత్రయగంధము కల్గియుండుటయే బంధము. వాసనాక్షయమే మోక్షము. వాసనలను పూర్తిగా వదలి, చివరకు మోక్షమును గూర్చిన కోరికను గూడ వదిలివేయాలి. ఇదే మహాసమాధి. దీనినే భగవద్గీత "బ్రాహ్మీస్థితి" అన్నది. కనుకనే గీతలో 18వ అధ్యాయము "మోక్షసన్న్యా సయోగము" అయినది. మోక్షవాసన కూడ చివరకు నశించాలి. దీనికై ముందుగా మానసికములైన విషయవాసనలను వదలి, మైత్రి, కరుణ మొదలైన పవిత్రవాసనలను (భావనలను) గ్రహించాలి. సాధన తీవ్రతర మవుతుండగా – ఆ తరువాత వానిని కూడ వదలి, వానితో వ్యవహరిస్తున్నా లోపల శాంతి, సర్వత్ర సమాన స్నేహము, చిన్మాత్ర వాసన కలిగియుండాలి. ఆ తరువాత మనో బుద్ధులతో కూడినదానిని కూడ వదలి, శేషించియున్న ఆత్మయందే స్థిరముగా నిలిచి ఉండాలి. ఇదే "సంపూర్ణమహాసమాధి"! ఈ స్థితిలో యోగులు ఎంతకాలమైనా ఉంటారు. వారికి శరీరస్మృతి ఉండదు. ఉదా॥ వాల్మీకి శరీరముపై పుట్టలు పెట్టుట. గాఢనిద్రలోను శరీరజ్ఞానము ఉండదు కనుక సమాధి స్థితిని వివరించుటకు సులభ మార్గముగా నిద్రతో పోల్చిచెప్పుట జరిగినది. అంతేకాని నిద్ర– సమాధి ఎన్నడును ఒక్కటికావు.

నిద్రలో కర్మబంధములు తాత్కాలికముగా అనుభవమునకు రావు. కాని మేల్కొన్న తరువాత అన్ని బంధములు యథాతథముగానే ఉంటాయి. సమాధియందు – సమాధినుండి బాహ్యమునకు వచ్చినప్పుడు (యోగికి) కర్మబంధములు తగుల్కొనవు. సమాధి వలన కర్మ నశిస్తుంది.

జీవన్ముక్తులు 1) లోక వ్యవహార ప్రధానులు (2) వివేక ప్రధానులు (3) సమాధిప్రధానులు – అని మూడు విధములుగా ఉన్నారు. కొందరు జీవన్ముక్తి – విదేహముక్తి రెండూ ఒకటే అంటారు. కాని జీవన్ముక్తి సోపాధికము (శరీరముతో కూడినది). విదేహముక్తి నిరుపాధికము. అనగా అఖండచైతన్య మాత్ర స్వరూపము. జీవన్ముక్తులలో భేదము లున్నాయి. విదేహముక్తిలో భేదములు లేవు.

బ్రహ్మలోకమును గూడ తృణీకరించునంతటి వైరాగ్యము, గాఢ నిద్రతో సమానమైన సమాధినిష్ఠ, బ్రహ్మాత్మ సాక్షాత్కారము, ఈ మూడు గలవారు బ్రహ్మవిద్వరిష్ఠులు. అలాగాక బ్రహ్మసాక్షాత్కారమునొంది, వైరాగ్యము, ఉపరతి లేక – లోకవ్యవహారములో తిరుగుతూ, సుఖ దుఃఖములు అనుభవించేవారు కొందరుంటారు. వీరు సాధారణ జీవన్ముక్తులు. నూటికి 99% ఈ రెండవరకమువారే లోకమున ఉన్నారు.

సప్త జ్ఞాన భూమికలు

బ్రహ్మజ్ఞాన సముపార్జనకు సాధనములు, స్థానములు అయినవి జ్ఞాన భూమికలు. ఇవి ఏడు 1) శుభేచ్ఛ = బ్రహ్మజిజ్ఞాస. 2) విచారణము = బ్రహ్మాత్మవిచారము. 3) తనుమానసము = పరోక్షబ్రహ్మాత్మ నిశ్చయము. ఈ మూడు సమ్యగ్దర్శన సాధనములే కనుక ఎప్పటివలె జగత్తు ఉన్నదనే బుద్ధినిచ్చేవి కనుక వీనిని "జాగరితము" అందురు. (సవికల్పసమాధి). 4) సత్త్వాపత్తి : అపరోక్ష బ్రహ్మాత్మ సాక్షాత్కారము (బ్రహ్మవిత్). బ్రహ్మాత్మానుభూతి వలన జగత్తు అసద్భాసముగ గోచరిస్తుంది కనుక ఇది "స్వప్నము" అనబడును. 5) అసంసక్తి = బ్రహ్మవిద్వరుడు. 6) పదార్థభావిని = బ్రహ్మవిద్వరీయుడు. వీరు నిర్వి కల్పసమాధి నుండి స్వయముగాను, ప్రక్కనున్నవారివలనను అప్పు డప్పుడు మేల్కొల్పబడుతూ, సర్వదా యోగనిద్రలోనే ఉంటారు. కనుక దీనిని "సుషుప్తి" (నిద్ర) అందురు 7) తుర్యగా = బ్రహ్మ విద్వరిష్ఠుడు. వీరు స్వయముగా కాని, ప్రక్కవారివలనగాని నిర్వకల్ప సమాధి నుండి ప్రబుద్ధులు (మేల్కొల్పబడువారు) కారు. వీరి మనస్సు శూన్య కుంభము లవలె (వట్టికుండ) విషయవాసనారహితమై, సముద్రగర్భములో ఉంచిన పూర్ణకుంభమువలె (లోపల, వెలుపల నీరే) – అఖండబ్రహ్మానంద పరిపూర్ణమై, అవస్థాత్రయ రహితమై ఉంటుంది. దీనినే "తురీయ స్థితి" (నాల్గవది) అంటారు. ఇది దేహత్రయ, అవస్థాత్రయ, గుణత్రయ, కాలత్రయాదులకు అతీతమైనది. (ఈ విషయములు శ్రీ విద్యారణ్యుల వారు "జీవన్ముక్తి వివేకము"లో "జ్ఞానభూమికలను గూర్చి", "జీవన్ముక్తు లను గూర్చి" వివరించిన వానినుండి స్వీకరింపబడినవి.).

సమాధి స్థితిలో కొందరికి అణిమాది సిద్ధులు లభించవచ్చు. ఇవి యోగలక్షణములే కాని, జ్ఞాని లక్షణములు కావు. సమాధిస్థితినొందిన జ్ఞానులుకూడ ప్రారబ్ధకర్మను అనుభవిస్తారు. కాని వారికి కర్మానుభవ జ్ఞానము ఉండదు. కారణము – వారు దేహత్రయాతీతమైన నిత్యానంద స్థితిలో ఉంటారు కనుక. ఉదా॥ శ్రీ రామకృష్ణపరమహంస, శ్రీరమణ మహర్షి, మొదలైన మహాత్ములు.

సమాధిని గూర్చిన కొన్ని వివరణములు

పతంజలి యోగశాస్త్రములో చిత్తము యొక్క ఏకాగ్రతయే "సమాధి" అన్నారు. కాని వేదాంతగ్రంథములు (ఉపనిషత్తులు) అటువంటి సమాధి సమ్యగ్దర్శన సాధనమని, చిన్మాత్రస్వరూపావస్థయే సమాధి అని పేర్కొ న్నాయి. ఈ రెండు సమాధులకును "నిశ్చలాత్మస్థితియే" లక్షణము. చిత్తసమాధియొక్క నిశ్చలాత్మత్వము ప్రయత్న సాధ్యము. చిత్సమాధి యొక్క నిశ్చలాత్మత్వము సహజము. ఈ రెంటికిని యోగమనే పేరు. యోగమనగా చిత్తసమాధి అని, జీవాత్మపరమాత్మల సంయోగ మని అర్థములు గలవు. మొదట "చిత్తసమాధి" ఏర్పడవలెను. తరువాత "చిత్సమాధి" ఏర్పడగలదు. చిత్తసమాధిలో కైవల్యముక్తి లభించదు. అది "చిత్సమాధి" లోనే లభిస్తుంది.

జీవునికి విశ్రాంతి నిచ్చే సుషుప్తిలో విలీనమైన చిత్తము – ఆ సుకృతము నిద్రానుభూతిలో నశించగానే తిరిగి త్రిపుటిక్లేశములోనికి

జీవునికి వి(శాంతినిచ్చే సుషుప్తిలో విలీనమైన చిత్తము - ఆ సుకృతము నిద్రానుభూతిలో నశించగానే తిరిగి త్రిపుటిక్లేశములోనికి వచ్చునట్లే - త్రిగుణాత్మకముల మయిన ప్రకృతిలో విలీనమైన చిత్తము కూడ ఆ సమాధి స్థితి నశించగానే తిరిగి ప్రపంచవాసనలలోనికి రాగలదు. కనుక "చిత్తసమాధి" కంటే "చిత్‌సమాధి"యే శ్రేష్ఠమైనది. ఈ సమాధి నుండి చిత్తము వెలుపలి0కి వచ్చినా - అది చిత్తుతో (జ్ఞానముతో) కలిసి, ఆ జ్ఞానానందగుణములనొంది వస్తుంది కనుక దీనికి ప్రపంచవాసనలు అంటవు. నిద్రాస్థితి తాత్కాలికము. సమాధి స్థితి శాశ్వతము.

వచ్చునట్లే - త్రిగుణాత్మకములమయిన ప్రకృతిలో విలీనమైన చిత్తము కూడ ఆ సమాధి స్థితి నశించగానే తిరిగి ప్రపంచవాసనలలోనికి రాగలదు. కనుక "చిత్తసమాధి" కంటే "చిత్‌సమాధి"యే శ్రేష్ఠమైనది. ఈ సమాధినుండి చిత్తము వెలుపలికి వచ్చినా - అది చిత్తుతో (జ్ఞానముతో) కలిసి, ఆ జ్ఞానానందగుణములనొంది వస్తుంది కనుక దీనికి ప్రపంచవాసనలు అంటవు. నిద్రాస్థితి తాత్కాలికము. సమాధి స్థితి శాశ్వతము.

చిత్త సమాధిలో జీవాత్మపరమాత్మల ఐక్యము లేదు. చిత్ సమాధిలో జీవాత్మ పరమాత్మల ఐక్యస్థితి ఉన్నది. చిత్ సమాధి చిత్తవృత్తిరహితము. చిత్త సమాధి చిత్తవృత్తి పరంపరా రహితము. చిత్ సమాధిలో తెలియబడునది (జ్ఞేయము), తెలియబడువాడు (జ్ఞాత) ఉండరు. కేవలము జ్ఞానము మాత్రమే (తెలివి) ఉండును. చిత్త సమాధిలో జ్ఞేయము, జ్ఞాత మరువబడునే కాని, లేకపోవుట అనేది ఉండదు.

సమ్యగ్దర్శన మనగా "అమనస్క - అఖండ చిదాత్మస్వరూపుడై" ఉండటమే! ఇదియే కైవల్యముక్తి. పోతన మహాకవి "శ్రీకైవల్యపదంబు జేరుటకునై" చింతించినది ఇదే! అనగా తాను నిత్యము 'అఖండ చిదానందరూపుడై' వెల్గొందటం!

సరస్వత్యుపనిషత్తు సమాధిని ఆరు విధములుగా పేర్కొన్నది. నామ రూపములు వదలి, సచ్చిదానందతత్పరులే, హృదయమున 'సమాధి'ని సర్వదా అనుష్ఠించాలి. అలాగే బాహ్యమందు ఉండాలి. హృదయ మందలి సమాధి సవికల్పము, నిర్వికల్పము అని రెండు విధములు. సవికల్పము దృశ్యము, శబ్దము అని ద్వివిధము. చిత్తములో నున్న కామాదులు దృశ్యములు. చేతనము దానికి సాక్షి. ఇలా వానిని దర్శించుట దృశ్యసవికల్పసమాధి. "నేను ద్వంద్వాతీతుడ నయ్యాను" మొదలైన మాటలు అనుకొనుట శబ్దసవికల్పసమాధి. స్వానుభూతి వలన దృశ్యశబ్దాపేక్షలేనిది-గాలిలేని చోట దీపమువలె ఉండేది - నిర్వికల్పసమాధి. ఇదికాక బాహ్యమున ఏదోయొక వస్తువునందు నామ రూపములు వేరుచేసి, దృక్‌తన్మాత్రలు గలది - స్తబ్ధమైన రసాస్వాదన గలది - ఆరవది.

దేహాభిమానము నశింపగా - పరమాత్మ తెలియబడగా - ఎక్కడె క్కడికి మనస్సు వెళ్తుందో అక్కడక్కడ పరమమైన అమృతము లభిస్తుంది. హృదయగ్రంథి భేదింపబడుతుంది. సర్వసంశయములు తొలగుతాయి. ఆ పరాత్పరుని చూడగానే సర్వకర్మలు నశిస్తాయి.

"నాయందు జీవత్వము, ఈశత్వము రెండును కల్పితములు. వాస్తవ ములు కావు", అని తెలిసికొన్నవారు - ముక్తులు.

మొత్తముపై (1) అంతర్దృశ్యానువిద్ధ సవికల్పసమాధి (2) అంతశ్శ బ్దానువిద్ధ సవికల్పసమాధి (3) బాహ్యదృశ్యానువిద్ధ సవికల్ప సమాధి (4) బాహ్యశబ్దానువిద్ధ సవికల్పసమాధి (5) అంతర నిర్వికల్ప సమాధి (6) బాహ్యనిర్వికల్ప సమాధి- అని ఆరువిధములుగా ఈ 'సమాధి' ఉపనిషత్తులందు ప్రసిద్ధమైయున్నది. ఇవిగాక యోగశాస్త్రము ప్రాణా యామ విధానములో కొన్ని సమాధి భేదములను పేర్కొన్నది. కాగా సమాధి విశేషములు అనేక విధములుగా గోచరిస్తున్నాయి.

ఏది యెట్లున్నా - చిత్తమును / మనస్సును ఆత్మలో లయింపజేసి, ఆత్మగుణములను దానికి పొందింపజేసి, అఖండబ్రహ్మానంద రసామృత మును నిరంతరము ఆస్వాదించుటయే నిజమైన 'సమాధి' అనుట సారాంశము. ఇటువంటి దివ్యభవ్యస్థితి నిద్రలో ఎలా సిద్ధిస్తుంది? నిద్రలో చిత్తము/మనస్సు-తన సహజ లక్షణములతోనే ఆత్మనుండి - (ఏ గుణమును స్వీకరించకుండానే) బహిర్గతమై ప్రపంచోన్ముఖము కాగలదు. అది ద్వంద్వములకు వశమవుతుంది. కనుక నిద్రకు - సమాధి స్థితికి చాల భేదమున్నది. మనకు నిత్యానుభవంలో సన్నిహితంగా ఉన్న స్థితిని ఆధారంగా, ఉపమానంగా గైకొని, మహాత్ములు మహత్తర విషయమును వివరిస్తారు. వేదాంతమున నిద్ర ఉపమానమే (పోలిక) తప్ప - ఉపమేయము (అసలు వస్తువు) కాదు.

నిద్రయే సమాధికాదు. నిద్రవంటిది సమాధి అని మహాత్ముల నిర్వచనము!